# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 336 | పేజీలు: 4 | వెల: రూ.4/- | ఆదివారం 13 జులై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## డ్రగ్స్ ఇచ్చి విద్యార్థినిపై రేప్!

### ఐఐఎం-కోల్‌కతా హాస్టల్‌లో ఘటన

**కోల్‌కతా, జులై 12 (నమస్తే ఉదయం):** కోల్‌కతాలో ఇటీవల న్యాయ విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన ఘటన మరువక ముందే మరో లైంగిక దాడి జరిగినట్లు ఫిర్యాదు వచ్చింది. ఐఐఎం-కోల్‌కతాలో చదువుకుంటున్న ఓ విద్యార్థినిపై అక్కడి బాలుర హాస్టల్‌లో ఓ విద్యార్థి లైంగిక దాడికి పాల్పడినట్లు పోలీసులు శనివారం తెలిపారు. శుక్రవారం ఈ దారుణం జరుగగా, నిందితుడిని అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు. కౌన్సెలింగ్ కోసం తనను హాస్టల్‌కు పిలిపించారని, అక్కడ డ్రగ్స్ కలిపిన పానీయం తాగి తాను స్పృహ కోల్పోయానని విద్యార్థిని పోలీసులకు ఫిర్యాదు చేసింది. స్పృహ వచ్చిన తర్వాత తాను రేప్‌నకు గురైనట్లు గుర్తించానని ఆమె తెలిపింది. ఈ విషయాన్ని ఎవరికైనా చెప్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని నిందితుడు తనను బెదిరించినట్లు ఆమె పోలీసులకు తెలిపింది.



## ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్‌తో రేవంత్ భేటీ

### కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలి

### రాష్ట్రానికి భారంగా అధిక శాతం వడ్డీలు: సీఎం రేవంత్‌రెడ్డి

### ప్రధాని ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్ర దేవ్ భేటీ

**హైదరాబాద్, జులై 12 (నమస్తే ఉదయం)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లో గల తన నివాసంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్. మహేంద్ర దేవ్‌తో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే

..మిగతా 2లో

## విదేశీ డిగ్రీలతో అప్పులపాలు కావొద్దు

### సీజేఐ గవాయ్



హైదరాబాదులోని నల్సార్ లా యూనివర్సిటీ 22వ స్నాతకోత్సవం

ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్

విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ మాత్రమేనని వెల్లడి

భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని ఉద్ఘాటన

**హైదరాబాద్, జులై 12 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ సుజయ్ పాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో న్యాయరంగంలోకి ప్రవేశిస్తున్న యువ న్యాయవాదులకు మరియు విద్యార్థులకు కీలక సలహాలు ఇచ్చారు. విదేశీ డిగ్రీల కోసం అప్పులు చేయవద్దని న్యాయ విద్యార్థులను మరియు వారి కుటుంబాలను ఆయన హెచ్చరించారు, భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని నొక్కి చెప్పారు. విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ అని, ఒకరి ప్రతిభ వారి పని ద్వారా నిరూపించుకోవాలని ఆయన అన్నారు. విదేశీ డిగ్రీల కోసం కుటుంబాలపై అప్పుల భారం మోపవద్దని ఆయన సూచించారు. న్యాయ వృత్తిలో అంకితభావం మరియు ప్రజాసేవ యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు. ఇక, నేడు న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో హైలైట్ చేశారు, భారతదేశం వివిధ న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంటుందని, న్యాయవాదులు మరియు న్యాయసేవలో ఉన్నవారు అందరి మాటలను జాగ్రత్తగా వినడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో కృత్రిమ మేధస్సు (ఏఐ)ని ఉపయోగించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, దీనిని సరిగ్గా ఉపయోగించుకుంటే తీర్పులను వేగంగా అందించడంలో

..మిగతా 2లో



## రేవంత్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది: లక్ష్మణ్

### బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

### ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారన్న లక్ష్మణ్

### జనాభా గణాంకాలను బయటపెట్టాలని డిమాండ్

**హైదరాబాద్, జులై 12 (నమస్తే ఉదయం)**

బీసీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కేబినెట్ మీటింగ్ లో తీర్మానం చేయడమంటే బీసీలను మరోసారి మోసగించడమేనని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం

..మిగతా 2లో

## 23 మంది మావోల లొంగుబాటు



**రాయపూర్, జులై 12 (నమస్తే ఉదయం)**

ఛత్తీస్‌గఢ్‌లో వరుస లొంగుబాట్లతో మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. భారీగా మావోలు లొంగిపోయారు సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట శనివారం 23 మంది మావోయిస్టులు లొంగిపోయారు. శుక్రవారం నారాయణపూర్ జిల్లాలో ఎస్పీ రాబిన్‌సన్ ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయిన విషయం తెలిసిందే. సుక్మా జిల్లాలో లొంగిపోయిన 23 మందిపై రూ. 1.18 కోట్ల రివార్డ్ ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. లొంగిపోయిన వారిలో 9మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం గృహాలను నిర్మిస్తుందని ఆ రాష్ట్ర హోంమంత్రి విజయ శర్మ ప్రకటించారు. నక్సలిజం.. చాలామందిని వారి కుటుంబాలకు దూరం చేయడమే కాకుండా తండ్రి అయ్యే ఆనందం కూడా కోల్పోయేలా

..మిగతా 2లో

## నా హయంలో ప్రాజెక్టుకు శ్రీకారం

### జూరాల ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలి: మాజీ మంత్రి సమరసింహారెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జులై12 (నమస్తే ఉదయం)**
ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును శనివారం మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి సందర్శించారు. గేట్ల రోప్ ను పరిశీలించి గేట్ల నుంచి దిగువకు విడుదలవుతున్న నీటి ప్రవాహాని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు జూరాల ప్రాజెక్టు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు గుర్తు చేశారు. జూరాల ప్రాజెక్టు కు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోని నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.



జూరాల ప్రాజెక్టును పరిశీలిస్తున్న మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి

#### జూరాలకు కొనసాగుతున్న వరద

ప్రియదర్శిని జూరాల జలాశయానికి వరద కొనసాగుతోందని పీజేపీ అధికారులు తెలిపారు. శనివారం సాయంత్రాని జూరాలకు 1.08 లక్షల క్యూసెక్కుల వరద రాగా.. ప్రాజెక్టు 10 క్రస్ట్ గేట్లు ఎత్తి 68,640 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల జల విద్యుత్ కేంద్రంలోని 5 యూనిట్ల నుంచి ఉత్పత్తి కొనసాగుతుందని.. ఇందుకోసం 31,487 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నట్లు చెప్పారు. నెట్టెంపాడుకు 750 క్యూసెక్కులు, కోయిల్‌సాగర్‌కు 315, భీమా లిఫ్ట్-1కు 650, ఆవిరి రూపంలో 44, ఎడమ కాల్వకు 1030, కుడి కాల్వకు 470, ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు 150, సమాంతర కాల్వకు 800, భీమా లిఫ్ట్-2కు 750 క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9.657 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 8.222 టీఎంసీలు ఉన్నట్లు తెలిపారు.

## ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

### అహ్మదాబాద్ విమాన ప్రమాద నివేదికపై స్పందించిన రామ్మోహన్ నాయుడు

### తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాలన్న రామ్మోహన్ నాయుడు

### అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని సూచన



**న్యూఢిల్లీ, జులై 12 (నమస్తే ఉదయం)**

అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై తక్షణమే ఒక నిర్ణయానికి రావొద్దని, తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) సమర్పించిన ప్రాథమిక నివేదికపై ఆయన స్పందించారు.ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు, సిబ్బంది మనకు ఉన్నారని, వారు విమానయాన రంగానికి వెన్నుముక వంటి వారని మంత్రి అన్నారు. వారే విమానయాన రంగానికి ప్రధాన వనరులని, వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఎటువంటి నిర్ధారణకు రాకుండా తుది నివేదిక కోసం వేచి చూద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కేసులో అనేక సాంకేతిక అంశాలు

..మిగతా 2లో



# విదేశీ డిగ్రీలతో అప్పులపాలు కావొద్దు

మొదటి పేజీ తరువాయి...

సహాయపడుతుందని సీజేఐ తెలిపారు.

న్యాయవాద వృత్తిలో నైపుణ్యంతోపాటు సృజనాత్మకత అవసరమని, అవి పాటించినవారే ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ అన్నారు. వర్ణ వివక్ష, సామాజిక వివక్షపై పోరాడిన న్యాయవాదుల వారసత్వాన్ని అందిపుచ్చుకోవాలని యువ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. న్యాయవాద వృత్తిలో అడ్డంకులుంటాయని, వాటిని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు.

న్యాయవ్యవస్థలో విశ్వాసం, నిబద్ధత, ప్రజా సేవకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ షామీర్‌పేటలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ బీఆర్ గవాయ్, గౌరవ అతిథిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, నల్సార్ చాన్స్‌లర్, రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సీజేఐ పలుసూచనలు, సలహాలు ఇచ్చారు.



### విదేశీ విద్యపై మోజు వద్దు..

'నల్సార్ అంటే విద్యా నైపుణ్యం మాత్రమే కాదు.. చట్ట విలువల పట్ల దాని లోతైన నిబద్ధత. దేశంలో జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు ఇతర సంస్థల కంటే మెరుగ్గా ప్రమాణాలు పాటిస్తున్నాయి. కొత్త ప్రపంచం, సాంకేతిక పరిణామాలకు ప్రతిస్పందనగా వృత్తి అభివృద్ధి చెందుతున్నా.. ఇంకా బలమైన పునాదులు అవసరం. సహచరుల ఒత్తిడి కారణంగా విదేశీ విద్యపై మోజు పెంచుకోవద్దు. అంతర్జాతీయ అర్హతతోనే ఎదుగుదల సాధ్యమన్నది అవాస్తవం.

దేశంలో నాణ్యమైన విద్యకు కొదవలేదు. కొందరు ఆర్థిక భారమైనా విదేశాలకు వెళ్లాలని భావించడం సరికాదు. అది ఆ కుటుంబాలను అప్పుల్లో మునిగేలా చేస్తుంది. ఎల్ఎల్‌బీతోనే ఆగిపోకుండా ఎల్ఎల్ఎం సహా ఉన్నత చదువులపై దృష్టి సారించాలి. కోర్టు, కక్షిదారుల ముందు న్యాయవాదులు తమను తాము నిరూపించుకునేందుకు నిరంతరం కష్టపడాలి. న్యాయస్థానం ఇచ్చే తీర్పులపై అవగాహన పెంపొందించుకోవాలి. అప్పుడే సమర్థవంతమైన న్యాయవాదిగా నిలబడగలుగుతారు' అని సూచించారు.

### నిబద్ధతతో ముందుకు సాగాలి..

విద్యా నైపుణ్యం, రాజ్యాంగ విలువలు, సమ్మిళిత వృద్ధికి నల్సార్ కట్టుబడి ఉందని వర్సిటీ వీసీ శ్రీకృష్ణదేవరావు అన్నారు. ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం కింద ప్రత్యేక కోర్టుల ఆధునీకరణపై కేంద్రంతో కలిసి పని చేశామని చెప్పారు. డిగ్రీలు అందుకుని వెళ్తున్న విద్యార్థులు నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా డిగ్రీలు పూర్తి చేసుకున్న పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎం, ఎంబీఏ, ఎంఏ (పన్ను చట్టాలు), ఎంఏ (క్రిమినల్ జస్టిస్ మేనేజ్‌మెంట్), బీఏ ఎల్ఎల్‌బీ(హానర్స్), బీబీఏ (హానర్స్), బీబీఏ, పీజీ డిప్లొమా ప్రోగ్రామ్ విద్యార్థులకు పట్టాలను అందజేశారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జస్టిస్ బీఆర్ గవాయ్, రేవంత్‌రెడ్డి పసిడి పతకాలు ప్రదానం చేశారు. అత్యధికంగా ఇషికా గార్గ్ 8, ఖండేకర్ సుకృత్ శైలేంద్ర 7, అర్చిత సతీశ్ 6 పతకాలు సాధించారు. రెండు వీసీ మెడల్స్‌తో కలిపి మొత్తం 58 బంగారు పతాకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శామ్‌కోషి, జస్టిస్ వినోద్‌కుమార్, జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి, జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ.నరసింహారెడ్డి, అడ్వొకేట్ జనరల్ ఏ.సుదర్శన్‌రెడ్డి, వర్సిటీ రిజిస్ట్రార్ కె.విద్యుల్లతారెడ్డి, కేంద్ర సామాజిక న్యాయ సాధికారిత శాఖ కార్యదర్శి అమిత్ యాదవ్ (ఐఏఎస్) తదితరులు పాల్గొన్నారు. స్నాతకోత్సవం సందర్భంగా సీజేఐతో సీఎం రేవంత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.

### ఏఐతో సత్వర న్యాయం సాధ్యమే..

'ఏటా న్యాయవాద విద్యలోకి వచ్చే వారు పెరుగుతున్నారు. అయితే, వృత్తిలో నైపుణ్యం పెంచుకున్నవారే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు. దేశానికి ఉత్తమ న్యాయవాదుల అవసరం ఎంతో ఉంది. మనదేశం ఎదుర్కొంటున్న చట్టపరమైన సవాళ్లకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను వినియోగించాల్సిన సమయం ఆసన్నమైంది. సరైన పద్ధతిలో ఉపయోగిస్తే సత్వర న్యాయం అందించేందుకు దోహదం చేస్తుంది. స్నేహితులు, కుటుంబం, పుస్తకాలు, అభిరుచులు, ఆరోగ్యం, ఊహ.. ఈ ఐదు అంశాలు ఎప్పుడూ చెక్కుచెదరకుండా చూసుకోవాలి'అని ఉద్బోధించారు.

# 23 మంది మావోల లొంగుబాటు

మొదటి పేజీ తరువాయి...

చేస్తుందని హోంమంత్రి ఆక్షేపించారు. ఉద్యమంలో ఉండి స్టెరిలైజేషన్ చేయించుకున్న వారు జనజీవన స్రవంతిలోకి వస్తే.. ఐవీఎఫ్ ద్వారా తల్లిదండ్రులు అయ్యే అవకాశం కల్పిస్తామన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉంటు-న్న యువతి, యువకులకు అవసరమైతే సామూహిక వివాహాలు జరిపిస్తామని మంత్రి వెల్లడించారు. సుక్మా జిల్లా మాజీ కలెక్టర్ అలెక్స్ పాల్ మీనన్‌ను కిడ్నాప్ చేసిన ఘటనలో కీలక పాత్ర వహించిన మావోయిస్టు నేత లోకేష్ కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు.

# ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్‌తో రేవంత్ భేటీ

మొదటి పేజీ తరువాయి...

అంశంపై ఈ సందర్భంగా వారు చర్చలు జరిపారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం ముందుకు వెళుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించినట్లు ముఖ్యమంత్రి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. అనుసంధానంగా రేడియల్ రోడ్లను కూడా నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. అధిక వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందని, తిరిగి చెల్లించడం కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీలు చెల్లించడానికే అధిక ఆదాయం ఖర్చు చేయవలసి వస్తోందని అన్నారు. అధిక వడ్డీ రేట్లకు తీసుకున్న రుణాలపై వడ్డీ తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు.

# ట్రంప్ మరో సంచలన నిర్ణయం

### ఈసారి యూరప్ దేశాలే టార్గెట్!

### యూరప్ దేశాలతో పాటు, మెక్సికోపైనా సుంకాలు

### ఆగస్టు 1 నుంచి 30 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటన

### ప్రతీకార సుంకాలు విధిస్తే మరింత ఎక్కువ సుంకాలు విధిస్తామని హెచ్చరిక

న్యూఢిల్లీ, జులై 12 (నమస్తే ఉదయం)



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యూరోపియన్ యూనియన్ (ఈయూ) మరియు మెక్సికో నుంచి దిగుమతి అయ్యే అన్ని వస్తువులపై ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి 30 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం వాణిజ్య ఒప్పందాలలో సమతుల్యత సాధించేందుకు మరియు అమెరికా ఆర్థిక ప్రయోజనాలను కాపాడేందుకు తీసుకున్న చర్యగా ట్రంప్ వెల్లడించారు. ఈ ప్రకటన శనివారం నాడు ఆయన తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో లేఖ రూపంలో విడుదల చేశారు.

ట్రంప్ తన లేఖలో, మెక్సికో డ్రగ్ ట్రాఫికింగ్ నియంత్రణలో విఫలమైందని, ముఖ్యంగా ఫెంటానిల్ సంక్షోభానికి కారణమైన కార్టెల్స్‌ను అరికట్టడంలో నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. అలాగే, యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య సంబంధాలు సమానత్వ ప్రాతిపదికన లేవని, దీర్ఘకాలంగా వాణిజ్య లోటు ఉందని, ఇయూ యొక్క సుంకాలు మరియు వాణిజ్య అడ్డంకులు దీనికి కారణమని పేర్కొన్నారు. తాజాగా తాను విధించిన సుంకాలు ఇప్పటికే ఉన్న స్టీల్ వంటి రంగాలకు సంబంధించిన లెవీలకు అదనం అని వివరించారు.

అమెరికాతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్న ఈయూ, మెక్సికో దేశాలకు ఆగస్టు 1 వరకు గడువు ఇస్తామని, ఒప్పందాలు కుదిరితే సుంకాల రేట్లు తగ్గే అవకాశం ఉందని ట్రంప్ సూచించారు. అయితే, ఈ దేశాలు ప్రతీకార సుంకాలు విధిస్తే మరింత ఎక్కువ సుంకాలు విధిస్తామని హెచ్చరించారు.

ఈయూ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ఈ సుంకాలు వాణిజ్య యుద్ధానికి దారితీస్తాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆగస్టు 1 లోపు ఒప్పందం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఈ సుంకాలు అమెరికా వినియోగదారులు, వ్యాపారాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. గతంలో ట్రంప్ విధించిన సుంకాలు ఆర్థిక మార్కెట్లలో అలజడి సృష్టించాయి.



# ఆ సమయంలో కవిత తీహార్ జైల్లో ఉన్నారు

### పోరాటం ఎప్పుడు చేశారు?: టీపీసీసీ చీఫ్ ప్రశ్న

### బీసీ రిజర్వేషన్ల పెంపు క్రెడిట్‌ను కవిత తీసుకోవడంపై మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు

### రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను చేపట్టినప్పుడు కవిత జైల్లో ఉన్నారన్న టీపీసీసీ చీఫ్

### అసలు కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని నిలదీత

హైదరాబాద్, జులై 12 (నమస్తే ఉదయం)

బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను తాము చేపట్టిన సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జైలులో ఉన్నారని, ఆమె ఎప్పుడు పోరాటం చేశారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు క్రెడిట్‌ను కవిత తీసుకోవడంపై టీపీసీసీ చీఫ్ స్పందించారు.పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ఎప్పుడూ దృష్టి పెట్టలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన రిజర్వేషన్ల పెంపును కవిత తన విజయంగా చెప్పుకోవడం హాస్యాస్పదమని అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై ఆమె చెబుతున్న మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోందని ఎద్దేవా చేశారు. తీహార్ జైల్లో ఉన్న కవిత బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎప్పుడు పోరాటం చేశారని నిలదీశారు. అసలు కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు.కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలని అన్నారు. ఇలాంటి నిర్ణయాలని అభినందించేందుకు కూడా కేసీఆర్‌కు మనసు రావడం లేదని విమర్శించారు. గతంలో ఎన్నో బిల్లుల విషయంలో బీఆర్ఎస్ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి మద్దతు పలికిందని తెలిపారు. కానీ బీసీలకు మేలు జరిగే ఈ నిర్ణయంపై మాత్రం నోరు మెదపడం లేదని విమర్శించారు. కడుపునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విపక్షాల ధోరణి ఉందని అన్నారు.

# బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది

మొదటి పేజీ తరువాయి...



పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉందని... ఆ బిల్లుపై ఏమీ తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రపతి వద్ద 42 శాతం రిజర్వేషన్ కు సంబంధించిన బిల్లు పెండింగ్ లో ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తీసుకొస్తే... ఆ ఆర్డినెన్స్ కి గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారని అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లలో వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. జనాభా గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాదన నిలబడే అవకాశం ఉంటుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బుద్ర వెంకటేశం ఆధ్వర్యంలోని కమిషన్ బాధ్యతలను ఎందుకు సక్రమంగా నిర్వర్తించలేదని ప్రశ్నించారు. కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

మొదటి పేజీ తరువాయి...

ఇమిడి ఉన్నాయని ఆయన అన్నారు. అందుకే నివేదికపై ఇప్పుడే మాట్లాడటం తొందరపాటు అవుతుందని అభిప్రాయపడ్డారు.అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఏఏఐబీ 15 పేజీలతో కూడిన ప్రాథమిక నివేదికను ఇటీవల సమర్పించింది. విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్లలోనే ఇంధన నియంత్రణ స్విచ్‌లు ఆగిపోయినట్లు ఆ నివేదికలో పేర్కొంది. ఒక పైలట్ మరో పైలట్‌ను ఆ స్విచ్ ఎందుకు ఆపివేశావని ప్రశ్నించగా, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరొక పైలట్ చెప్పినట్లు నివేదిక వెల్లడించింది. కాక్‌పిట్‌లో పైలట్ల చివరి మాటలు ఇవేనని ఏఏఐబీ తెలిపింది. ఆ తర్వాత పైలట్లు మేడే కాల్ ఇచ్చారని పేర్కొంది.

# దక్షిణాది రాష్ట్రాలు బలోపేతం కాకుండా 'వికసిత్ భారత్' సాధ్యం కాదు

### కేరళ పర్యటనలో అమిత్ షా

న్యూఢిల్లీ, జులై 11 (నమస్తే ఉదయం)

దక్షిణాది రాష్ట్రాలు బలోపేతం కాకుండా 'వికసిత్ భారత్' సాధ్యం కాదు అని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. శనివారం కేరళలో బీజేపీ రాష్ట్ర కమిటీ కార్యాలయాన్ని, మొరార్జీ భవన్‌ను ప్రారంభించిన ఆయన, అక్కడి అధికార, ప్రతిపక్ష పార్టీలపై విమర్శల వర్షం కురిపించారు. సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్, ప్రతిపక్ష కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌లు రాష్ట్రంలో అవినీతిని సృష్టించాయని, బుజ్జగింపు రాజకీయాలను అనుసరిస్తున్నాయని దుయ్యబట్టారు. ఈ రెండు పార్టీలు కేరళను 'పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా' (పీఎఫ్ఐ) లాంటి దేశ వ్యతిరేక శక్తులకు సురక్షితమైన స్వర్గధామంగా మార్చాయని ఆరోపించారు.పుత్తారికండం మైదానంలో జరిగిన వార్డు స్థాయి నాయకుల సమావేశంలో, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులతో బీజేపీ పెద్ద సమావేశాన్ని నిర్వహించింది. అందులో పాల్గొన్న అమిత్ షా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, "బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ మాత్రమే కేరళ రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకురాగలదు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ వల్ల ఇది సాధ్యంకాదు. బలమైన దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి లేకుండా 'వికసిత్ భారత్' సాకారం కాదు. వికసిత్ భారత్‌కు మార్గం 'వికసిత్ కేరళం' ద్వారానే ఉంటుంది. కనుక ఇప్పటి నుంచి బీజేపీ ప్రాథమిక లక్ష్యం 'వికసిత్ కేరళం' అవుతుంది" అని అన్నారు.'వికసిత్ కేరళం మిషన్' లోగోను ఆవిష్కరించిన అమిత్ షా, ముఖ్యమంత్రి పీఠం కంటే కేరళ రాష్ట్ర అభివృద్ధే (వికసిత్ కేరళం) తమ ధ్యేయమని అన్నారు. 2022లో కేంద్ర ప్రభుత్వం 'పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా' (పీఎఫ్ ఐ)తోపాటు, దాని అనుబంధ సంస్థలను చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించింది. అయితే పీఎఫ్ఐపై కేరళ ప్రభుత్వం నిషేధం విధించలేదు. దీనిపై కూడా అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పీఎఫ్ఐ సంస్థపై నిషేధం విధించే అన్ని అధికారాలు కేరళ ప్రభుత్వానికి ఉన్నప్పటికీ, ఎందుకు అలా చేయడం లేదని' ప్రశ్నించారు.కానీ మోదీ సర్కార్ దేశ వ్యతిరేక శక్తులపై ఉక్కుపాదం మోపిందని, అందులో భాగంగా వివిధ ప్రాంతాలకు వ్యాపించిన పీఎఫ్ఐపై నిషేధం విధించి, దాని అగ్ర నాయకులను అరెస్ట్ చేయించిందని అమిత్ షా పేర్కొన్నారు."బీజేపీ, సీపీఎం రెండూ కేడర్ అధారిత పార్టీలు. అయితే ఈ రెండు పార్టీల మధ్య ప్రధానమైన వ్యత్యాసం ఉంది. బీజేపీ కేడర్ కోసం కాకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తుంది. కానీ సీపీఎం రాష్ట్ర అభివృద్ధి కంటే కార్యకర్తల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తుంది" అని అమిత్ షా అన్నారు.

అసోం, త్రిపురల్లో బలమైన పార్టీలు ఉన్నప్పటికీ, అక్కడ బీజేపీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందని, అలాగే తమిళనాడులో కూడా తమ పార్టీ అధికారంలోకి వస్తుందని అమిత్ షా అన్నారు. ఇక 2026 కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి, ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా బీజేపీ బరిలోకి దిగుతుందని ఆయన ప్రకటించారు.

కేరళలో ఈ ఏడాది చివర్లలో స్థానిక సంస్థల ఎన్నికలు, వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే అమిత్ షా కేరళలో బీజేపీ రాష్ట్ర కమిటీ కార్యాలయాన్ని, మొరార్జీ భవన్‌ను ప్రారంభించారు.

# గగన్ పహాడ్‌లో నేడు బోనాలు: అధ్వాన్నంగా రహదారులు

బుద్వేల్ జూలై12(నమస్తే ఉదయం): మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని గగన్ పహడ్, ఉడంగడ్డ, లక్ష్మీగూడ, దుర్గానగర్, వాంబే కాలనీలలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఉన్నాయి. అయితే ఈ బస్తీలలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. రోడ్డు పనులు ప్రారంభించినా అవి నేటికి పూర్తి కాలేదు. దీంతో భక్తులు లబోదిబోమంటున్నారు. ఆదివారం బోనాల ఉత్సవాలు ఉండగా నేటికి పనులు పూర్తికాకపోవడం పట్ల స్థానికంగా ఉండే దేవి ఆవేధన వ్యక్తం చేశారు. కనీసం నడవడానికి వీలు లేకుండ రోడ్లు ఉన్నాయన్నారు. బోనం ఎత్తుకుని మహిళలు ఎలా నడవాలి అని ప్రశ్నించారు. నెలల తరబడి రోడ్లు అధ్వాన్నంగా ఉన్న పట్టించుకోరా అంటు జనార్థన్ గౌడ్ అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఒక సారి గగన్ పహాడ్ లో పర్యటించి రోడ్లను బాగు చేయించాలన్నారు.

**నిద్రపోతున్న ఇంజనీరింగ్ అధికారులు : సూరెడ్డి వినయ్ రెడ్డి, బీజేపీ మైలార్ దేవుపల్లి డివిజన్ ఆధ్యక్షుడు :**

మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్ రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. ఆదివారం బోనాలు ఉండటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మధుబన్ కాలనీ రోడ్లు కూడా అద్వాన్నంగా ఉన్నాయి. ఆర్టీసీ బస్సులు ఆపివేస్తామని డిపో అధికారులు చెబుతున్నారు. రాజేం ద్రనగర్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిద్రపోతున్న విదంగా మారారు. ఇప్పటికైన పరిస్థితులను గమనించి రోడ్లు పనులు చేపట్టాలి.


గగన్ పహాడ్‌లో అధ్వాన్నంగా ఉన్న రోడ్డు


మధుబన్ కాలనీలో అధ్వాన్నంగా రహదారి


బోనాల చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## బోనాలకు 79 దేవాలయాలకు
# రూ.27 లక్షల పంపిణీ

బుద్వేల్ , జూలై12(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో ఉన్న అమ్మవారి దేవాలయాలకు బోనాల ఉత్సవాలకు రూ.27 లక్షలను పంపిణీ చేశారు. దేవాలయ కమిటీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని చెక్కులను తీసుకున్నారు. చెక్కుల పంపిణీ కార్యక్రమం లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీశంకర్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ మోహన్రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ రమాదేవి. రామశర్మలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాశ్ గౌడ్ లు మాట్లాడుతూ, బోనాల ఉత్సవాలను ప్రశాంతయుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని పం డుగలకు సమాన ప్రాణాన్యత ఇస్తున్నామన్నారు. బోనాల సందర్భంగా బస్తీలు, కాలనీలలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండ చూడాలన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని 79 దేవాలయాలకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మోహన్ రెడ్డి , ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ రమాదేవి, రామశర్మలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# కోలాటం కళాకారుడు దాసరి రాజశేఖర్‌కు నంది అవార్డు

నాగర్ కర్నూల్ జిల్లా ( మన్ననూర్)నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామానికి చెందిన కోలాటం కళాకారుడు దాసరి రాజశేఖర్ తెలుగు వెలుగు మహానంది జాతీయ గౌరవ పురస్కారంతో అవార్డును పొందారు. గ్రామంలోని అంబేద్కర్ కాలానికి చెందిన దాసరి వెంకటేశ్వర్లు అలివేలు చిన్న కుమారుడైన రాజశేఖర్ తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులో శనివారం జరిగిన త్యాగరాయ గ్రామసభ కార్యక్రమంలో మహానంది జాతీయ పురస్కార అవార్డు గ్రహీతగా స్వచ్ఛంద సేవా సమితి వారు జాతీయ గౌరవ పురస్కారంతో సత్కరించారు. రాజశేఖర్ చిన్నప్పటినుండి కళా రంగంలో చాకచక్కంగా ఉంటూ కోలాటం, నృత్యం, పాటలతో విశిష్ట ప్రతిభ కనబరిచే వాడని అవార్డు పొందినందుకు కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.


డాక్టర్ ఎలిపి రత్న ప్రసాద్ ను నంది అవార్డుతో సన్మానిస్తున్న వివిధ రంగాల ప్రముఖులు

# తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎలిపి రత్న ప్రసాద్‌కు మహనంది జాతీయ పురస్కారం

బుద్వేల్, జూలై12 (నమస్తే ఉదయం): తెలుగు భాషాభివృద్ధిలో విశిష్టమైన కృషి చేసినందుకు గాను ప్రభుత్వ సిటీ కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా పనిచేస్తున్న డాక్టర్ ఎలిపి రత్న ప్రసాద్ కు మహనంది జాతీయ పురస్కారం లభించింది. శనివారం నగరంలో తెలుగు వెలుగు సాహితీ, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ అఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని అం దజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎలిపి రత్న ప్రసాద్ మాట్లాడుతూ, తెలుగు పండితునిగా తన ఉద్యోగ జీవితంలో రాసిన వ్యాసాలను గమనించి తనకు ఈ అవార్డును అందజేశారన్నారు. భవిష్యత్లో తెలుగు బాషాభివృద్ధికి మంరింత కృషి చేస్తానన్నారు.


సులేమాన్, యూనస్‌లు

# పనిచేస్తున్న చోట ఓ యువకునిపై దాడిచేసి గాయపరిచిన ఇద్దరి అరెస్ట్

రాజేంద్రనగర్, జూలై 12 (నమస్తే ఉదయం): మనకే ఆర్డర్ లు సరిగ్గా లేవు.. మరొక వ్యక్తిని ఎందుకు తీసుకువచ్చావని తనతో పాటు పనిచేసే వ్యక్తిని ప్రశ్నించినందుకు గాను ప్రశ్నించిన వ్యక్తిని ఇద్దరు యువకులు కలసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన ఇది. వివరాలు అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు కథనం ప్రకారం ఈ విదంగా ఉన్నాయి...... అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 203 వద్ద గల జెప్టో స్టోర్ లో సులేమాన్ నగర్ కు చెందిన మహ్మద్ రేహాన్ (20) జెప్తో రైడర్ గా పనిచేస్తున్నాడు. అదే స్టోర్ లో మహమూద్ నగర్ హసన్ నగర్ కు చెందిన సులేమాన్ అలియాస్ సమీర్ (21) కూడా పనిచేస్తున్నాడు. వీరికి అంతంతమాత్రంగానే ఆర్థర్ లు వసు న్నాయి. ఇదిలా ఉండగా ఈ నెల 11న సులేమాన్ తనకు తెలిసిన యూనస్ అనే స్నేహితున్ని పనికి తీసుకువచ్చాడు. దీంతో మహ్మద్ రేహన్ అడ్డు చెప్పాడు. మనకే సరిగ్గా ఆర్థర్ లు రావడం లేదు. నీవేమో మరొకరని పనిలోకి తీసుకువచ్చావు అని ప్రశ్నించాడు. దానికి అగ్రహించిన సులేమాన్, అతని వెంట వచ్చిన యూనస్ లు మహ్మద్ రేహాన్ పై పిడిగుద్దులు గుద్దుతు గాయపరిచారు. యూనస్ పదునైన కత్తితో మహ్మద్ రేహన్ తొడపై గాయపరిచాడు. మహ్మద్ రేహాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని రేహాన్ పై దాడి చేసిన మహ్మద్ యూనస్, మహ్మద్ సులేమాన్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.



# నేడు కాటేదాన్, గగన్ పహాడ్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్, జూలై 12(నమస్తే ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం పదిన్నర నుండి మధ్యాహ్నం 12:30 వరకు పద్మశాలిపురం, మధుబన్ కాలనీ, ఆప్కో కాలనీ, శివాజీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శివాజీ నగర్ పారిశ్రామిక వాడ, శివశక్తి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన పారిశ్రామికవాడ, అక్షయ్ ఫుడ్ విద్యుత్ ఫీడర్, పహల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**కాటేదాన్ లో**

కాటేదాన్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. ఈ సెక్షన్ పరిధిలో నిర్వహణ, డి సి డబ్ల్యూ పనులు చేయటానికి మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం ఐదున్నర వరకు కాటేదాన్ విద్యుత్ ఫీడర్ రెండు పరిధిలో గల ప్రాంతాలైన విశ్వకర్మ ఇంజనీరింగ్, బ్యాటరీ కంపెనీ, బసప్ప హోటల్ దారి, హనుమాన్ టెంపుల్ ప్రాంతం, మినార్ హోటల్ ప్రాంతం, సప్న టాకీస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఎంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



యూ ఆకారంలో కూర్చో బెట్టి విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయుడు

# విద్యార్థులందరు ఒకే వరుసలో

బుద్వేల్, జూలై 12(నమస్తే ఉదయం): మొదటి బెంచ్.... చివరి బెంచ్ అనే తేడా లేకుండా విద్యార్థులందరినీ యు ఆకారంలో కూర్చోబెట్టి విద్యాబోధన చేస్తే అందరిపై ఉపాధ్యాయుడు దృష్టి నిలపడానికి వీలుంటుంది. తరగతికి 25 మంది విద్యార్థులు ఉన్నచోట్ల ఇలాంటి ప్రయోగం చేస్తే అందరు విద్యార్థులపై అటెన్షన్ ఉంటుంది. విద్యార్థులు కూడా మాస్టారు చెప్పే ప్రతి పాఠాన్ని శ్రద్ధగా వినడానికి వీలు కలుగుతుంది.

## చదువుకోమని చెబితే
# ఆత్మహత్య చేసుకున్నాడు

బుద్వేల్, జూలై 12 (నమస్తే ఉదయం): చదువుకోమని తల్లి మందలించినందుకు ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హైదర్ గూడ కు చెందిన సునీల్ (19) 10వ తరగతి ఫెయిల్ అయి ఇంటి వద్ద ఉంటున్నాడు. తల్లి బుద్ధిగా చదువుకొని ఇంటి వద్ద ఉండాలని సూచించింది. ఇదే విషయమై శనివారం ఉదయం కుమారున్ని మందలించింది ఇంట్లోకి వెళ్లిన సునీల్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందాడని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు


న్యాయమూర్తి రామకృష్ణారెడ్డిని సన్మానిస్తున్న పురుషోత్తమ రెడ్డి

# హైకోర్ట్ నూతన జడ్జి రామకృష్ణ రెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం పురుషోత్తం రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై12(నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్ర హై కోర్టు కు నూతనంగా ప్రధాన న్యాయమూర్తి (జడ్జ్) గా నియామకం అయిన రామకృష్ణ రెడ్డి ని హైదరాబాదులో శనివారం యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం పురుషోత్తం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జస్టిస్ రామకృష్ణారెడ్డిని సన్మానించిన వారిలో హై కోర్ట్ అడ్వకేట్ రాఘవేంద్ర రెడ్డి, చార్టెడ్ అకౌంటెంట్ రాఘవేంద్ర రెడ్డి, జయరాం, తదితరులు కలిసినవారిలో ఉన్నారు.

# గగన్ పహాడ్‌లో నేడు బోనాలు: అధ్వాన్నంగా రహదారులు

బుద్వేల్ జూలై12(నమస్తే ఉదయం): మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్, ఉడంగడ్డ, లక్ష్మీగూడ, దుర్గానగర్, వాంబే కాలనీలలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఉన్నాయి. అయితే ఈ బస్తీలలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. రోడ్డు పనులు ప్రారంభించినా అవి నేటికి పూర్తి కాలేదు. దీంతో భక్తులు లబోదిబోమంటున్నారు. ఆదివారం బోనాల ఉత్సవాలు ఉండగా నేటికి పనులు పూర్తికాకపోవడం పట్ల స్థానికంగా ఉండే దేవి ఆవేధన వ్యక్తం చేశారు. కనీసం నడవడానికి వీలు లేకుండ రోడ్లు ఉన్నాయన్నారు. బోనం ఎత్తుకుని మహిళలు ఎలా నడవాలి అని ప్రశ్నించారు. నెలల తరబడి రోడ్లు అధ్వాన్నంగా ఉన్న పట్టించుకోరా అంటు జనార్ధన్ గౌడ్ అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఒక సారి గగన్ పహాడ్ లో పర్యటించి రోడ్లను బాగు చేయించాలన్నారు.

**నిద్రపోతున్న ఇంజనీరింగ్ అధికారులు :**

**సూరెడ్డి వినయ్ రెడ్డి, బీజేపీ మైలార్ దేవుపల్లి డివిజన్ ఆధ్యక్షుడు :**

మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్ రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. ఆదివారం బోనాలు ఉండటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మధుబన్ కాలనీ రోడ్లు కూడా అద్వాన్నంగా ఉన్నాయి. ఆర్టీసీ బస్సులు ఆపివేస్తామని డిపో అధికారులు చెబుతున్నారు. రాజేం ద్రనగర్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిద్రపోతున్న విదంగా మారారు. ఇప్పటికైన పరిస్థితులను గమనించి రోడ్లు పనులు చేపట్టాలి.


గగన్ పహాడ్‌లో అధ్వాన్నంగా ఉన్న రోడ్డు


మధుబన్ కాలనీలో అధ్వాన్నంగా రహదారి


బోనాల చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## బోనాలకు 79 దేవాలయాలకు
# రూ.27 లక్షల పంపిణీ

బుద్వేల్ , జూలై12(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో ఉన్న అమ్మవారి దేవాలయాలకు బోనాల ఉత్సవాలకు రూ.27 లక్షలను పంపిణీ చేశారు. దేవాలయ కమిటీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని చెక్కులను తీసుకున్నారు. చెక్కుల పంపిణీ కార్యక్రమం లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీశంకర్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ మోహన్రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ రమాదేవి. రామశర్మలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాశ్ గౌడ్ లు మాట్లాడుతూ, బోనాల ఉత్సవాలను ప్రశాంతయుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని పం డుగలకు సమాన ప్రాణాన్యత ఇస్తున్నామన్నారు. బోనాల సందర్భంగా బస్తీలు, కాలనీలలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండ చూడాలన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని 79 దేవాలయాలకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మోహన్ రెడ్డి , ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ రమాదేవి, రామశర్మలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# కోలాటం కళాకారుడు దాసరి రాజశేఖర్‌కు నంది అవార్డు

నాగర్ కర్నూల్ జిల్లా ( మన్ననూర్)నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామానికి చెందిన కోలాటం కళాకారుడు దాసరి రాజశేఖర్ తెలుగు వెలుగు మహానంది జాతీయ గౌరవ పురస్కారంతో అవార్డును పొందారు. గ్రామంలోని అంబేద్కర్ కాలానికి చెందిన దాసరి వెంకటేశ్వర్లు అలివేలు చిన్న కుమారుడైన రాజశేఖర్ తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులో శనివారం జరిగిన త్యాగరాయ గ్రామసభ కార్యక్రమంలో మహానంది జాతీయ పురస్కార అవార్డు గ్రహీతగా స్వచ్ఛంద సేవా సమితి వారు జాతీయ గౌరవ పురస్కారంతో సత్కరించారు. రాజశేఖర్ చిన్నప్పటినుండి కళా రంగంలో చాకచక్కంగా ఉంటూ కోలాటం, నృత్యం, పాటలతో విశిష్ట ప్రతిభ కనబరిచే వాడని అవార్డు పొందినందుకు కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.


డాక్టర్ ఎలిపి రత్న ప్రసాద్ ను నంది అవార్డుతో సన్మానిస్తున్న వివిధ రంగాల ప్రముఖులు

# తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎలిపి రత్న ప్రసాద్‌కు మహనంది జాతీయ పురస్కారం

బుద్వేల్, జూలై12 (నమస్తే ఉదయం): తెలుగు భాషాభివృద్ధిలో విశిష్టమైన కృషి చేసినందుకు గాను ప్రభుత్వ సిటీ కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా పనిచేస్తున్న డాక్టర్ ఎలిపి రత్న ప్రసాద్ కు మహనంది జాతీయ పురస్కారం లభించింది. శనివారం నగరంలో తెలుగు వెలుగు సాహితీ, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ అఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని అం దజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎలిపి రత్న ప్రసాద్ మాట్లాడుతూ, తెలుగు పండితునిగా తన ఉద్యోగ జీవితంలో రాసిన వ్యాసాలను గమనించి తనకు ఈ అవార్డును అందజేశారన్నారు. భవిష్యత్లో తెలుగు బాషాభివృద్ధికి మంరింత కృషి చేస్తానన్నారు.



# పనిచేస్తున్న చోట ఓ యువకునిపై దాడిచేసి గాయపరిచిన ఇద్దరి అరెస్ట్

రాజేంద్రనగర్, జూలై 12 (నమస్తే ఉదయం): మనకే ఆర్డర్ లు సరిగ్గా లేవు.. మరొక వ్యక్తిని ఎందుకు తీసుకువచ్చావని తనతో పాటు పనిచేసే వ్యక్తిని ప్రశ్నించినందుకు గాను ప్రశ్నించిన వ్యక్తిని ఇద్దరు యువకులు కలసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన ఇది. వివరాలు అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు కథనం ప్రకారం ఈ విదంగా ఉన్నాయి...... అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 203 వద్ద గల జెప్టో స్టోర్ లో సులేమాన్ నగర్ కు చెందిన మహ్మద్ రేహాన్ (20) జెప్టో రైడర్ గా పనిచేస్తున్నాడు. అదే స్టోర్ లో మహమూద్ నగర్ హసన్ నగర్ కు చెందిన సులేమాన్ అలియాస్ సమీర్ (21) కూడా పనిచేస్తున్నాడు. వీరికి అంతంతమాత్రంగానే ఆర్ధర్ లు వసు న్నాయి. ఇదిలా ఉండగా ఈ నెల 11న సులేమాన్ తనకు తెలిసిన యూనస్ అనే స్నేహితున్ని పనికి తీసుకువచ్చాడు. దీంతో మహ్మద్ రేహన్ అడ్డు చెప్పాడు. మనకే సరిగ్గా ఆర్ధర్ లు రావడం లేదు. నీవేమో మరొకరని పనిలోకి తీసుకువచ్చావు అని ప్రశ్నించాడు. దానికి అగ్రహించిన సులేమాన్, అతని వెంట వచ్చిన యూనస్ లు మహ్మద్ రేహాన్ పై పిడిగుద్దులు గుద్దుతు గాయపరిచారు. యూనస్ పదునైన కత్తితో మహ్మద్ రేహన్ తొడపై గాయపరిచాడు. మహ్మద్ రేహాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని రేహాన్ పై దాడి చేసిన మహ్మద్ యూనస్, మహ్మద్ సులేమాన్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.



# నేడు కాటేదాన్, గగన్ పహాడ్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్, జూలై 12(నమస్తే ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం పదిన్నర నుండి మధ్యాహ్నం 12:30 వరకు పద్మశాలిపురం, మధుబన్ కాలనీ, ఆపో్క కాలనీ, శివాజీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శివాజీ నగర్ పారిశ్రామిక వాడ, శివశక్తి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన పారిశ్రామికవాడ, అక్షయ్ ఫుడ్ విద్యుత్ ఫీడర్, పహల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**కాటేదాన్ లో**

కాటేదాన్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. ఈ సెక్షన్ పరిధిలో నిర్వహణ, డి సి డబ్ల్యూ పనులు చేయటానికి మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం ఐదున్నర వరకు కాటేదాన్ విద్యుత్ ఫీడర్ రెండు పరిధిలో గల ప్రాంతాలైన విశ్వకర్మ ఇంజనీరింగ్, బ్యాటరీ కంపెనీ, బసప్ప హొటల్ దారి, హనుమాన్ టెంపుల్ ప్రాంతం, మినార్ హొటల్ ప్రాంతం, సప్న టాకీస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఎంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



యూ ఆకారంలో కూర్చో బెట్టి విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయుడు

# విద్యార్థులందరు ఒకే వరుసలో

బుద్వేల్, జూలై 12(నమస్తే ఉదయం): మొదటి బెంచ్.... చివరి బెంచ్ అనే తేడా లేకుండా విద్యార్థులందరినీ యు ఆకారంలో కూర్చోబెట్టి విద్యాబోధన చేస్తే అందరిపై ఉపాధ్యాయుడు దృష్టి నిలపడానికి వీలుంటుంది. తరగతికి 25 మంది విద్యార్థులు ఉన్నచోట్ల ఇలాంటి ప్రయోగం చేస్తే అందరు విద్యార్థులపై అటెన్షన్ ఉంటుంది. విద్యార్థులు కూడా మాస్టారు చెప్పే ప్రతి పాఠాన్ని శ్రద్ధగా వినడానికి వీలు కలుగుతుంది.

## చదువుకోమని చెబితే
# ఆత్మహత్య చేసుకున్నాడు

బుద్వేల్, జూలై 12 (నమస్తే ఉదయం): చదువుకోమని తల్లి మందలించినందుకు ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హైదర్ గూడ కు చెందిన సునీల్ (19) 10వ తరగతి ఫెయిల్ అయి ఇంటి వద్ద ఉంటున్నాడు. తల్లి బుద్ధిగా చదువుకొని ఇంటి వద్ద ఉండాలని సూచించింది. ఇదే విషయమై శనివారం ఉదయం కుమారున్ని మందలించింది ఇంట్లోకి వెళ్లిన సునీల్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందాడని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు


న్యాయమూర్తి రామకృష్ణారెడ్డిని సన్మానిస్తున్న పురుషోత్తమ రెడ్డి

# హైకోర్ట్ నూతన జడ్జి రామకృష్ణ రెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం పురుషోత్తం రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై12(నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్ర హై కోర్టు కు నూతనంగా ప్రధాన న్యాయమూర్తి (జడ్జ్) గా నియామకం అయిన రామకృష్ణ రెడ్డి ని హైదరాబాదులో శనివారం యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం పురుషోత్తం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జస్టిస్ రామకృష్ణారెడ్డిని సన్మానించిన వారిలో హై కోర్ట్ అడ్వకేట్ రాఘవేంద్ర రెడ్డి, చార్టెడ్ అకౌంటెంట్ రాఘవేంద్ర రెడ్డి, జయరాం, తదితరులు కలిసినవారిలో ఉన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733